క్లుప్తంగా

కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

హాలియా : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హాలియా యూనిట్ ఆధ్వర్యంలో ఈనెల 12న నిర్వహించనున్న కంటి వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు పొందరయ్య తెలిపారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కంటివైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. హైదరాబాద్‌కు చెందిన మెడివిజన్ కంటి ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఈనెల 12న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3గంటలకు వరకు ఈ వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పుల్లారెడ్డి, కోశాధికారి రామలింగయ్య తదితరులు ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం


సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

దేవరకొండ : భారతీయ జనతాపార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్‌నాయక్ అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం దేవరకొండ పట్టణంలోని ప్రధాన రహదారిపై భారతీయ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి చెనమోని రాములు, నాయకులు మల్లేష్‌నాయక్, వినోద్ రాథోడ్, ఏటి కృష్ణ, నర్సింహ, అంజయ్య, భిక్షపతి ,సైదులు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ కళావేదిక జిల్లా కోశాధికారిగా శ్రీనివాస్




నిడమనూరు : తెలంగాణ రాష్ట్ర కళా వేదిక నల్లగొండ జిల్లా కోశాధికారిగా మండలంలోని ముప్పారం గ్రామానికి చెందిన కంచి శ్రీనివాస్ శనివారం నియమితులయ్యారు. కంచి శ్రీని వాస్ తెలంగాణ ఉద్యమంలో విద్యావంతుల వేదికలో చురుకుగా పనిచేశాడు. కవి, గాయకుడిగా జిల్లాలో పేరున్న శ్రీనివాస్‌కు కోశాధికారి పదవి ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. తనకు జిల్లా కోశాధికారి పదవి రావడానికి కారణమైన రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్, జిల్లా అధ్యక్షుడు సైదులుకు, సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపాడు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు కృషి చేయాలి

దేవరకొండ : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం దేవరకొండలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, నాయకులు కేతావత్ లాలునాయక్, సురేష్ పాల్గొన్నారు.

మాజీ నక్సలైట్ మృతి



మిర్యాలగూడ అర్బన్: పీపుల్స్ వార్ మాజీ నాయకుడు సుబ్బు రామలింగారెడ్డి(81) శనివారం సాయంత్రం మిర్యాలగూడ పట్టణంలోని సంతోష్‌నగర్‌లో గల ఆయన నివాసంలో మృతిచెందారు. వేములపల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన సుబ్బు రామలింగారెడ్డి పీపుల్స్ కొండపల్లి సీతారాయయ్య వంటి పలువురు నాయకులతో కలిసి పని చేశారు. వరంగల్, నల్లగొండ ప్రాంతాలలో పార్టీకి సేవలు అందించారు. వృద్ధాప్యంలో ఉన్న ఆయన కొన్నేళ్లుగా అమెరికాలోని తన కూతురు వద్ద నివాసముంటున్నారు. ఇటీవల ఆయన మిర్యాలగూడకు వచ్చారు. సుబ్బు రామలింగారెడ్డి మృతిపై పలువురు సంతాపం ప్రకటించారు.

కుటుంబ సభ్యులకు చిన్నారి అప్పగింత


చిన్నారిని తాతకు అప్పగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

మిర్యాలగూడ అర్బన్: తప్పిపోయి రోడ్డు పక్కన తచ్చాడుతున్న చిన్నారని ట్రాఫిక్ పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. మిర్యాలగూడ పట్టణంలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని సీతారంపురానికి చెందిన సతీష్ కూతురు శ్రీజ శనివారం తప్పిపోయింది. పట్టణంలోని రోడ్డుపై తచ్చాడుతుండగా అదే సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ మోహన్‌బాబు హోంగార్డు కిరణ్ లు గుర్తించారు. అక్కడే ఉన్న ఆటోవాలా సమాయంతో చిన్నారి ఆచూకీని కనుకున్నారు. అనంతరం చిన్నారి తాతకు చిన్నారిని అప్పగించారు. సాయపడిన ఆటోడ్రైవర్లు మహేష్, ప్రతాప్‌లను ఎస్ఐ అభినందించారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం


హాలియా : కొత్తపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు


పెద్దవూర: పెద్దగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో..

దేవరకొండ : పట్టణంలోని రవీంద్రభారతి ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు రాజకీయ నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ లెంకల లక్ష్మీసత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు రామకృష్ణ, సుభాన్, వెంకట్‌రెడ్డి, జమీరుద్దీన్, అనిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ జాన్స్ పాఠశాలలో..

మిర్యాలగూడ : పట్టణంలోని సెయింట్‌జాన్స్ పాఠశాలలో చిన్నారులు శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.చిన్నారులు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా ఆయా పాత్రలను పోషించి అలరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీష, ఉపాధ్యాయులు భవాని, పరమేశ్వరి, నాగలక్ష్మీ, పద్మ, సుజాత, వనజ, లావణ్య, స్వప్న, వరప్రసాద్, మల్లిఖార్జున్, రవిశంకర్‌రెడ్డి, లోకేష్, సుమన్, వెంకటేష్, మోహన్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

శ్లోక పాఠశాలలో..

పట్టణంలోని శ్లోక పాఠశాలలో చిన్నారులు శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వ్యవహరించిన పాత్రలు అందరిని అలరించాయి ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ కట్టా అనిత, ప్రిన్సిపాల్ రావిపూడి రాధిక, పాల్గొన్నారు.

కొత్త జెడ్పీహెచ్ఎస్‌లో..

హాలియా : అనుముల మండలంలోని కొత్తపల్లి జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీఈఓగా సూర్యతేజ, కలెక్టర్‌గా వి విజయలక్ష్మి, ఎమ్మెల్యేగా కె నాని, ప్రధానోపాధ్యాయులుగా ఎం నవ్య వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి విజయలక్ష్మి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూర్మారెడ్డి, రామకృష్ణ, చింతల వెంకటేశ్వర్లు, నసీమాసుల్తాన, సూర్యకాంతం, హేమలత పాల్గొన్నారు.

పెద్దవూర : మండలంలోని పెద్దగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి పాత్రలను చక్కగా నిర్వర్తించి ఔరా అనిపించారు. గవర్నర్‌గా ఎస్.అనూష, ముఖ్యమంత్రిగా శ్రవణ్, విద్యాశాఖ మంత్రిగా బిందుశ్రీ, కలెక్టర్‌గా పూజితలు వ్యవహరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం మారం రవీందర్, ఉపాధ్యాయులు రేపాల అశోక్, గుంటక రామాంజిరెడ్డి, గౌసుద్దీన్, మేదరి దేవేందర్, సుదర్శన్, అరుణ పాల్గొన్నారు.


దేవరకొండ : రవీంద్రభారతి పాఠశాలలో..


మిర్యాలగూడ : సెయింట్‌జాన్స్ స్కూల్‌లో..


మిర్యాలగూడ : శ్లోక పాఠశాలలో..

అవిశ్వాస తీర్మానం కోరుతూ కలెక్టర్‌కు వినతి


కలెక్టర్ హరిచందనకు వినతిపత్రం అందజేస్తున్న హాలియా మున్సిపల్ కౌన్సిలర్లు

హాలియా: హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం కోరుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు శనివారం నల్లగొండలో జిల్లా కలెక్టర్ హరిచందనకు వినతి పత్రం అందజేశారు. హాలియా మున్సిపాలిటీలో మొత్తం 12 మంది సభ్యులు ఉండగా వారిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి చెరో ఆరుగురు చొప్పున గెలుపొందారు. ఎక్స్‌అఫీషియో ఓట్లతో బీఆర్ఎస్ పార్టీ హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించుకుంది. ఇందులో ఇద్దరు బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. దీంతో కాంగ్రెస్ బలం ఎనిమిదికి చేరింది. కలెక్టర్‌ను కలిసిన వారిలో హాలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, వార్డు కౌన్సిలర్లు యడవెల్లి అనుపమనరేందర్‌రెడ్డి, అన్నెపాక శ్రీనివాస్, గౌనీ సుధారాణి రాజా రమేష్ యాదవ్, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, ప్రసాద్ నాయక్, తక్కెళ్ళపల్లి యల్లమ్మతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, కాంగ్రెస్ యువజన నాయకులు తక్కెలపల్లి సైదులు తదితరులు ఉన్నారు.

ఘంటసాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : అమరగాయకుడు ఘంటసాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జూనియర్ ఘంటసాల భోయనపల్లి భుజంగరావు, ముసా అలీఖాన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్య సమాజ మందిరంలో మిర్యాలగూడ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే అమరగాయకుడు ఘంటసాల వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి గాయలకుందరూ ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసాచారి, కందుకూరి సుదర్శన్‌లు మాట్లాడారు. అనంతరం జూనియర్ ఘంట సాల బొయనపల్లి భుజంగరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మునీర్, టీవీచారి, శేఖర్, మోహన్‌రావు, తారకరామం, శ్రీనివాసాచారి, సైదాచారి, సరస్వతి, రజిత, రాజేశ్వరీ తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత

డిండి : మండల కేంద్రానికి చెందిన వెన్ను వెంకటేశ్వరరావు, అన్నెపాక నాగరాజు శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. డిండి యువత చేయూత కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మృతుల కుటుంబ సభ్యులకు వేర్వేరుగా రూ.10వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఆర్థికసాయం అందజేసిన వారిలో శైలేష్, శ్రీనివాస్‌గౌడ్, దినేష్, శ్రీనువాసులు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

తప్పులను వేగవంతంగా సరిచేయాలి


గుర్రంపోడు ఎంపీడీఓ కార్యాలయంలో సర్వే నమోదును పరిశీలిస్తున్న ఆర్డీఓ

గుర్రంపోడు : ప్రజాపాలనలో మహాలక్ష్మీ పథకానికి సంబంధించిన తప్పుల వివరాలను సేకరించి వేగవంతంగా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అప్‌లోడ్ ప్రక్రియను పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. లబ్ధిదారుల నుంచి గ్యాస్ ఏజెన్సీల పేర్లు, కన్స్యూమర్ నెంబర్ల సవరణలకు మాత్రమే ప్రభుత్వం అనుమతినిచ్చినట్లు తెలిపారు. 5600 దరఖాస్తుల తప్పులను గుర్తించి ఇప్పటి వరకు 4వేల దరఖాస్తు దారుల నుంచి మళ్లీ వివరాలు సేకరించి నమోదు చేశామని, ఇంకా 1500 దరఖాస్తుల అప్‌లోడ్ పెండింగ్‌లో ఉన్నట్లు ఎంపీపీడీఓ సుధాకర్ వివరించారు. వివరాలకు సేకరించడంపై సిబ్బందికి అవగాహన కల్పించామని తెలిపారు.

వేగవంతంగా దరఖాస్తుల పరిశీలన

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం అభయాస్తం ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా ప్రజాపాలన కార్యక్రమంలో మహాలక్ష్మి పథకం రూ 500ల గ్యాస్ కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పరిశీలన వేగవంతంగా సాగుతుందని మండల తహసీల్దార్ హరిబాబు అన్నారు. శనివారం మండలంలోని ఊట్లపల్లి, రాయినిపాలెం, యాద్గార్‌పల్లి, గూడూరు, శ్రీనివాస్‌నగర్, తుంగపాడు గ్రామాల్లో జరుగుతున్న డేటా సేకరణను పరిశీలించి మాట్లాడారు. ఖమ్మం, వరంగల్, నల్లగొండ శాసనమండలి పట్టభద్రుల ఓటు నమోదులో జిల్లాలో మిర్యాలగూడ రెండో స్థానంలో ఉందన్నారు. ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకున్న పట్టణ, మండలాలకు చెందిన దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించి జిల్లా నమోదు అధికారికి సమర్పించనున్నట్లు తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం


సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న గిరిజన నాయకులు

మిర్యాలగూడ : గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతి రోజు ఆప్షనల్ హాలిడేగా ప్రకటించడంపై శనివారం పట్టణంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ధనావత్ సిద్దునాయక్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గిరిజనుల ఓట్లను దండుకున్నాయే తప్ప వారి సమస్యలను పరిష్కరించలేదన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల హక్కులను గుర్తించడం శుభసూచికమన్నారు. అదేవిధంగా హైదరాబాద్‌లో సంత్ సేవాలాల్ విగ్రహ ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించడం హర్షణీయమన్నారు. గోర్‌బోలి భాషను 8వ షెడ్యూల్‌లో చేర్పించడానికి కేంద్రానికి సహకరిస్తామని ప్రకటించడంపై ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగునాయక్, మాన్యనాయక్, సీతారాంనాయక్, చక్రినాయక్, బాలునాయక్, కిషన్‌నాయక్, సైదానాయక్, అశోక్‌నాయక్, కోటేష్‌నాయక్, బాలునాయక్, కృష్ణనాయక్, భాస్కర్‌నాయక్, అంజినాయక్, సంతోష్‌నాయక్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీఎస్ఎస్ ఆధ్వర్యంలో..

సంత్ సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15న ఆప్షనల్ హాలిడేగా ప్రభుత్వం ప్రకటించడంపై ఏఐబీఎస్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు పానుగోతు నాగరాజునాయక్ శనివారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో లావూరి రవీందర్‌నాయక్, కుర్ర అశోక్‌నాయక్, ధనావత్ బాలునాయక్, రమావత్ నాగునాయక్, వినోద్‌నాయక్, కిషన్‌నాయక్, భాస్కర్‌నాయక్, సోమ్లనాయక్, రమేష్‌నాయక్, శివనాయక్, చందునాయక్ పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సు కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్ట్ విధానాలకు నిరసనగా ఈ నెల 14న హైదరాబాద్‌లోని మియాపూర్‌లో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య అన్నారు. రాష్ట్ర సదస్సు కరపత్రాలను శనివారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. అదే రోజు ఎంసీపీఐయూ దివంగత పొలిట్‌బ్యూరో సభ్యుడు తాండ్ర కుమార్ ద్వితీయ వర్థంతి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సైదమ్మ, నాయకులు కాశి, గోపి, వీరయ్య, సత్యం, భరత్ పాల్గొన్నారు.

ప్రమోషన్లు సక్రమంగా అమలు చేయాలని వినతి


ఎస్టీ కమిషన్ వైస్ చైర్మన్ అనంత్‌నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న డాక్టర్ ఆనంద్

మిర్యాలగూడ టౌన్ : ప్రభుత్వ ఉద్యోగ ప్రమోషన్లలో ఎస్టీలకు రిజర్వేషన్లు సక్రమంగా అమలు జరిగేలా చూడాలని కోరుతూ భారత జాతీయ ఎస్టీ కమిషన్ వైస్ చైర్మన్ అనంత్‌నాయక్‌కు శనివారం బంజారా మహిళా సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ ఆనంద్ ఢిల్లీలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అదే విధంగా గిరిజనులపై రోజు రోజుకు జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆ పత్రంలో కోరారు.

సంక్షిప్త సమాచారం

నిందితులను కఠినంగా శిక్షించాలి

నిడమనూరు : కామారెడ్డి జిల్లా మాచారెడ్డిలో దళిత మహిళను వివస్త్రను చేసి దాడి చేసిన సంఘటనలో పాల్గొన్న నిందితులపై కేసులు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను శనివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజంలో దళితులపై నేటికీ జరుగుతున్న దాడులను ఖండిస్తున్నట్లు తెలిపారు. మహిళకు రక్షణ కల్పించాలని, కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దైద శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు నాగార్జున, మేకల వెంకన్న, జీవన్, రవి పాల్గొన్నారు.

తుంగపాడులో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

మిర్యాలగూడ అర్బన్ : మండలంలోని తుంగపాడు గ్రామంలో శనివారం ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు పాల్గొని వేద పండితుల ఆశీర్వాదాలు పొందారు. మాజీ సర్పంచ్ వెంకన్న, కరుణాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, అరుణ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నిడమనూరు : మండలంలోని వెనిగండ్లలో శనివారం సీసీ రోడ్డు పనులను జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సునీత, మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, కొండాశ్రీనివాసరెడ్డి, శివమారయ్య, నర్సింగ్ విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, పీఏసీఎస్ డైరెక్టర్ పోలె రవి, సుదాకర్, ప్రసాద్, పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు అందజేత

వేములపల్లి : మండలంలోని మొల్కపట్నం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు కాంగ్రెస్ గ్రామశాఖ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాతంగి రణధీర్ శనివారం పరీక్ష ప్యాడ్లు, నోట్‌పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను అభ్యసించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

మల్లమ్మకు నివాళి

మాడుగులపల్లి : మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త రెడ్డపాక మల్లమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మల్లమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. తాజా మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పొగుల సైదులు అన్నారు. శనివారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ బీసీలపై చిన్న చూపుచూస్తున్నాయని ఆరోపించారు.

20శాతం నిధులు కేటాయించాలి

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 20శాతం నిధులను కేటాయించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంగోతు హేమంత్‌నాయక్ అన్నారు. శనివారం స్థానిక ఏబీవీపీ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లల్లో కనీస వసతులు కూడా లేకుండా పోయాయన్నారు.

ప్రాజెక్టుల అప్పగింతతో తీవ్ర నష్టం


సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రకుమార్

దేవరకొండ : శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం వల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లాకు తీవ్ర నష్ట జరుగుతుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం దేవరకొండలో ఏర్పాటు చేసిన ‘చలో నల్లగొండ’ సభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా జలాల పంపిణీని కేఆర్ఎంబీకీ కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించడం వల్ల ఎడమ కాల్వ రైతాంగం మళ్లీ తిరోగమణం అయ్యే పరిస్థితి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాగర్ డ్యాం కేంద్ర బలగాల చేతికి పోయిందని, అక్కడ మనల్ని అడుగు కూడా పెట్టనియ్యడం లేదన్నారు. ఇదంతా కాంగ్రెస్ వాళ్ల చేసిన నిర్వాహకమని ఆయన ధ్వజమెత్తారు. కృష్ణా జలాలపై కేంద్రం పెత్తనంతో ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, పాలమూరు జిల్లాలు సాగు, తాగునీటి కోసం కేంద్రం అనుమతి కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ‘చలో నల్లగొండ’ సభకు దేవరకొండ నియోజకవర్గ నుంచి 10వేలకు పైగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బహిరంగ సభ ఇన్‌చార్జ్ భూపతిరెడ్డి, నాయకులు కేతావత్ బిల్యానాయక్, వడ్త్య రమేష్‌నాయక్, హన్మంతు వెంకటేష్, మక్కమళ్ల బాలయ్య, తూం నాగార్జున్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, మారుపాకల సురేష్‌గౌడ్, టీవీఎన్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ముత్యాల సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు ఎవరూ అధైర్య పడొద్దు


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్

త్రిపురారం : బీఆర్ఎస్ నాయకులు మండల, గ్రామ స్థాయిలో ప్రజల్లో ఉండాలని, ఓడిపోయామని అధైర్య పడొద్దని, పార్టీ ప్రతి ఒక్కరి అండగా ఉంటుందని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్, ఇన్‌చార్జ్ జాజుల సురేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నోముల భగత్ యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 13న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ పిలుపు మేరకు నాయకులు బాధ్యతగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బహునూతుల నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, మర్ల చంద్రారెడ్డి, త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, కామర్ల జానయ్య, పావనగుడ్ల వెంకటాచారి, జగిలి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాజారాం సింగ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు దస్తగిరి, సుశీల్ నాయక్, అవిరెండ్ల సైదులు, జంగిలి శ్రీనివాస్, నగిరి శ్రీనివాస్, మాధా దనలక్ష్మీ, చింతకాయల యాదయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా సంఘాన్ని బలోపేతం చేయాలి


భాస్కర్ నాయక్‌ను సన్మానిస్తున్న రాంచందర్ నాయక్

త్రిపురారం : రాజకీయ పార్టీలకు అతీతంగా గిరిజనులు ఐక్యంగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని ఆలిండియా బంజారా సేవా సంఘం (ఏఐబీసీసీ) రాష్ట్ర అధ్యక్షుడు, ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. త్రిపురారం మండలంలోని వస్తం తండాకు చెందిన దనావత్ భాస్కర్ నాయక్ ఆ సంఘం సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా శనివారం గిరిజనులు మండల కేంద్రంలో భాస్కర్ నాయక్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాంచందర్‌నాయక్ మాట్లాడుతూ బంజారాలు రాజకీయంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. నూతన అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ.. సంఘాన్ని బలోపేతం చేసుకొని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృజ్ఞతలు తెలిపారు.సీ కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భారతీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సంయుక్త జానయ్య, ఏఐబీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు రావు, బీజేపీ సీనియర్ నాయకులు రావి కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వెంకట్రాం, సుశీల్ నాయక్, మహిళ అధ్యక్షురాలు పద్మ, ఉషా నాయక్, వీరయ్య పలువురు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణ పనులు పరిశీలన


డ్రెయినేజీ నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ భార్గవ్, కమిషనర్

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జడ్చర్ల–కోదాడ ప్రధాన జాతీయ రహదారి సాగర్ రోడ్డులో చేపడుతున్న డ్రెయినేజీ నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సి పల్ కమిషన్ పూర్ణచందర్‌లు పరిశీలించి మాట్లాడారు. ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న డ్రెయినేజీ నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలని, రోడ్డు విస్తరణలో భాగగా చేపడుతున్నందున్న డ్రెయినేజీ వెడల్పు వంటివి ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులను వేగవంతంగా చేపడితే ఇబ్బందులు కొంత మేరకు తొలగిపోతాయన్నారు. ఆయన వెంట మున్సిపల్ డీఈ సాయిలక్ష్మి, మున్సిపల్ ఏఈ హాసింబాబా, టీపీఓ సోమయ్య, బీఆర్ఎస్ నాయకులు అమృతం సత్యం, గోవింద్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే అథారిటీ కౌన్సిల్ సభ్యుడిగా శ్రీనివాస్



మిర్యాలగూడ : జాతీయ రహదారుల భద్రత కౌన్సిల్ సభ్యుడిగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన సీనియర్ న్యాయవాది గూడూరు శ్రీనివాస్‌రావును నియమిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ ఇంజనీర్, రీజినల్ అధికారి సుభోద్‌కుమార్ శనివారం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ రవాణా, రహదారుపలై జరిగే భూసేకరణ, ప్రమాదాలు వంటి కేసులను ప్రభుత్వం తరుపున వాదించేందుకు తెలంగాణ రాష్ట్ర రీజియన్ నుంచి 12మందిని నామినేట్ చేయగా అందులో సీనియర్ న్యాయవాది గూడూరు శ్రీనివాస్‌రావును నియమించినట్లు తెలిపారు. శ్రీనివాస్‌రావు నియామకంపై మిర్యాలగూడ బార్ అసోసియేషన్ సభ్యులు కుంభం శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, పవన్‌కుమార్, మల్లేష్, రాజశేఖర్, మట్టయ్య, మంజునాథ్, శ్రీనివాస్‌చారి, అభినందనలు తెలిపారు.

రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న కేంద్రం

మిర్యాలగూడ : కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేంద్రం తమ ఆధీనంలోకి తీసుకోవడం రాష్ట్రాల హక్కుల కాలరాయడమేనని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. శనివరం దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఐ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించకుండా కృష్ణా నదిలో తెలంగాణ వాటా తేల్చకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మెతక వైఖరి అవలంభించి రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తరువాత కృష్ణా నది నీటిపై బహిరంగ సభ పెట్టడం ప్రజలను తప్పుదారి పట్టించడమేనన్నారు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయని కేసీఆర్‌కు నల్లగొండలో బహిరంగ సభ పెట్టే హక్కులేదన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శులు ధీరావత్ లింగానాయక్, జిల్లా యాదగిరి, నాయకుల శాంతా,కోటయ్య, దుర్గమ్మ, షమీం, వెంకన్న, రాములు పాల్గొన్నారు.